క్లుప్తంగా

విద్యుత్ సరఫరాకు అంతరాయం

రామచంద్రపురం: రామచంద్రపురం మండలంలో 33/11 కేవీ, పట్టణంలోని 11 కేవీ సబ్‌స్టేషన్ రెండో ఫీడర్, టౌన్ వన్ ఫీడర్ మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు రామచంద్రపురం డివిజన్ ఈఈ కె.విజయానంద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. మెయిన్ రోడ్డు, రత్నంపేట, గుబ్బలవారిపేట, హౌసింగ్ బోర్డు, ముచ్చుమిల్లి, లలితానగర్, వీఎస్ఎం కాలేజీ, గవర్నమెంట్ హాస్పటల్, మోడరన్ కాలేజ్, రామకృష్ణ సెంటర్, బ్రాడీపేట, మార్కెట్ సెంటర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

చెల్లూరు, రాయవరం, పసలపూడి స్టేషన్లలో..

రాయవరం: విద్యుత్ లైన్లలో ప్రత్యేక మరమ్మతుల కారణంగా రాయవరం, చెల్లూరు, పసలపూడి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ వై.విజయానంద్ గురువారం విలేకరులకు తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్లు, లైన్లు, వ్యవసాయ లైన్లలో మరమ్మతుల కారణంగా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్టు వివరించారు. రాయవరం సబ్‌స్టేషన్ పరిధిలో లొల్ల, సోమేశ్వరం, వెదురుపాక, వి.సావరం, నదురుబాద, బిక్కవోలు మండలంలోని కొమరిపాలెం, తొస్సిపూడి, పందలపాక, చెల్లూరు సబ్‌స్టేషన్ పరిధిలో చెల్లూరు, మాచవరం, పసలపూడి సబ్‌స్టేషన్ పరిధిలో పసలపూడి, యర్రమట్టిపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

వైభవంగా లక్ష పత్రి పూజ



స్వామివారికి పూజలు చేస్తున్న పండితులు

కె.గంగవరం: యండగండి గ్రామంలోని శివాలయం వద్ద దేవస్థానం ఆధ్వర్యంలో లక్షపత్రి పూజను గురువారం వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు కొత్తలంక నాగేశ్వరరావు బ్రహ్మత్వంలో వేద పండితులు ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో పాటు ఏకాదశి రుద్రాభిషేకం, స్వామివారికి లక్షపత్రి పూజ నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. గ్రామానికి చెందిన వీవీఎస్ చౌదరి దంపతులు పీటలపై కూర్చుని పూజలు జరిపించారు. సాయంత్రం ఆలయం వద్ద అన్న సమారాధన జరిగింది.

జ్యోతి పరమాత్మ స్వరూపం



దీపోత్సవం కరపత్రాలను ఆవిష్కరిస్తున్న చిట్టియ్యదొర, అర్చకస్వాములు

కాజులూరు: సమాజంలోని చీకట్లను తొలగించి మనస్సుకి ముక్తి మార్గాలను ప్రసాదించే జ్యోతి పరమాత్మ స్వరూపమని వైఎస్సార్ సీపీ మండల రైతు విభాగ అధ్యక్షుడు, దుగ్గుదుర్రు పీఏసీఎస్ చైర్మన్ రేమళ్ల చిట్టియ్యదొర అన్నారు. దుగ్గుదుర్రు పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో డిసెంబర్ పదిన నిర్వహించనున్న కార్తిక దీప ప్రజ్వలన పురస్కరించుకుని నిర్వాహక కమిటీ ముద్రించిన కరపత్రాలు, గోడపత్రికలను అర్చక స్వాములతో కలసి గురువారం చిట్టియ్యదొర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు పూజ్యం నాగేశ్వరరావుశర్మ, కడలి రాంపండు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట మండలం మెర్నిపాడులో సర్పంచ్ గారపాటి సౌజన్య, అశోక్ కుమార్ దంపతులతో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు. అయ్యప్ప మాలధారులు స్వామిని కీర్తిస్తూ గేయాలను ఆలపించారు.

అంగరలో ఏకాహం

కపిలేశ్వరపురం: అంగర కొత్తచెరువు రహదారిలోని సాయిబాబా ఆలయ ఆవరణలో గురువారం తోరాటి కనక రామకృష్ణ ఆధ్వర్యంలో ఏకాహ భజన సంకీర్తనల ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. కార్తిక మాసం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భజన భక్త బృందం సభ్యులు దేవతా మూర్తులను కీర్తిస్తూ గీతాలను ఆలపించారు. ఆలయం వద్ద అన్న సమారాధన జరిగింది.

స్టడీ మెటీరియల్ అందజేత

కపిలేశ్వరపురం: ఇంటర్మీడియట్‌లో మెరుగైన ఫలితాలను సాధించేందుకు నాణ్యత ఉన్న మెటీరియల్ దోహదపడుతుందని మాచర ప్లస్2 హైస్కూల్ హెచ్ఎం రమాదేవి అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థినులకు మాచర వెల్ఫేర్ అల్యూమినియం అసోషియేషన్ ఆధ్వర్యంలో రూ.5 వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను గురువారం అందజేశారు. ప్రొఫెసర్ గొడవర్తి భగవాన్ తన తల్లి పర్వత వర్ధనమ్మ పేరిట మెటీరియల్ ఉచితంగా అందించారు.

ఆహ్లాదానికి పెద్దపీట

- పట్టణంలో రూ.2 కోట్లతో పార్కుల అభివృద్ధి
- కౌన్సిల్ సమావేశంలో మంత్రి వేణు వెల్లడి



కౌన్సిల్ సమావేశంలో మంత్రి వేణుతో చైర్‌పర్సన్ శ్రీదేవి

రామచంద్రపురం: పట్టణంలో నాలుగు పార్కులను రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధులు రూ.2 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్టు రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ వెల్లడించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో మంత్రి వేణు ఎక్స్ అఫీషియో సభ్యునిగా పాల్గొన్నారు. మొత్తం 19 అంశాలను కౌన్సిల్ ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. వీటన్నింటినీ కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. పట్టణంలో రూ.12 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎస్టీపీ వాటర్ ప్లాంట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

ప్రాధాన్య క్రమంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం

ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ పురపాలక సంఘాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. పట్టణంలో ఇప్పటికే 95 శాతం రోడ్లు, డ్రైన్ల పనులు ప్రాధాన్య క్రమంలో పూర్తి చేసినట్టు వివరించారు. పట్టణంలో మురికి కాలువల ద్వారా వచ్చే మురుగు నీటిని శుద్ధి చేసే ప్లాంటు ఏర్పాటుకు ఇప్పటికే స్థల సేకరణ జరిగిందని వెల్లడించారు. శుద్ధి చేసిన నీటితో రైతులు పంట సాగు చేసుకునేలా పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. ఇందుకు ఇప్పటికే రూ.12 కోట్లు విడుదలయ్యాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పట్టణంలో విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులకు మంత్రి ఆదేశించారు. సమావేశంలో కమిషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, డీఈ దుర్గాప్రసాద్, కౌన్సిలర్లు వాడ్రేవు సాయిప్రసాద్, కేతా శ్రీను, పాలపర్తి శ్వేతపావని, మేడిశెట్టి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక విధానం పూర్తి పారదర్శకం



మండపేటలో వివరాలు వెల్లడిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- తప్పుడు ప్రచారం మానుకోవాలని ఎమ్మెల్యే వేగుళ్లకు హితవు

కపిలేశ్వరపురం (మండపేట): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇసుక విధానం పూర్తి పారదర్శకమైందని, కపిలేశ్వరపురం ఇసుక ర్యాంపులో తాను అక్రమాలకు పాల్పడుతున్నానంటూ టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఖండించారు. అది వాస్తవమైతే ఇసుక ర్యాంపును ఆపగలవా అంటూ జోగేశ్వరరావుకు సవాల్ విసిరారు. పదే పదే ఇసుక విధానాన్ని విమర్శించడమూ, ర్యాంపుల్లో అవినీతి జరుగుతుందంటూ తప్పుడు ప్రచారాన్ని చేయడానికే ఎమ్మెల్యే వేగుళ్ల అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మండపేటలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఓట్లేసి గెలిపించిన ప్రజలను పక్కనపెట్టి, ఎన్నికలే పరమావధిగా అధికార పక్షాన్ని విమర్శిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటమి చెందుతారన్న భయంతో ఎమ్మెల్యే వేగుళ్ల నిరాధార ఆరోపణలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు.

మండపేట కౌన్సిల్‌లో చారిత్రాత్మక తీర్మానం

మండపేట పట్టణ ప్రధాన రహదారిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు మండపేట పురపాలక సంఘం కౌన్సిల్‌లో చేసిన తీర్మానం చారిత్రాత్మకమైందని ఎమ్మెల్సీ తోట అన్నారు. దళిత సోదరులు అనేకసార్లు ఈ విషయమై ఎమ్మెల్యే వేగుళ్లను కోరినా, అందుకు అంగీకరించలేదని విమర్శించారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు అంగీకరించని ఎమ్మెల్యే వేగుళ్ల.. కనీసం అనుమతులు లేకుండా తమ పార్టీ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేశారన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేష్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, తవిటిక రత్నకుమార్, సాదే రామ్మూర్తి, కోనాల సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాల ఏర్పాటు



మండపేట కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

- మండపేట కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీ తోట

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, జ్యోతీరావ్ పూలే విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్టు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తెలిపారు. మండపేట మున్సిపల్ కార్యాలయంలో గురువారం చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. చైర్‌పర్సన్ దుర్గారాణి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. పలు సమస్యలపై చర్చకు ఆహ్వానించారు. ఎక్స్ అఫీషియో సభ్యులు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజుబాబు హాజరయ్యారు. ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ స్థానిక 20వ వార్డు గొల్లపుంత కాలనీలో నిర్మించిన మహిళా స్వశక్తి భవనాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ ప్రభుత్వ భవనాలను సమకూర్చడంలోనూ, వాటిని త్వరితగతిన నిర్మించి వినియోగంలోకి తేవడంలోనూ తమ ప్రభుత్వం ముందుందన్నారు. పనులు పూర్తయిన వెంటనే భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఆ దిశగా అడుగులు వేస్తోందన్నారు. పట్టణ ప్రధాన కూడళ్లలో డా.బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావ్ పూలే, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలను త్వరితగతిన ఏర్పాటు చేస్తామన్నారు. ఆ దిశగా కౌన్సిల్ ఆమోదం తెలపడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల మరణించిన మాజీ కౌన్సిలర్ డాక్టర్ పాలడుగు సత్యవతికి కౌన్సిల్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ విప్ పోతంశెట్టి ప్రసాద్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

వీఆర్ఓ మౌనికకు నివాళులు



మౌనిక చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వీఆర్ఓలు

రామచంద్రపురం రూరల్: శ్రీకాకుళం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వీఆర్ఓ మౌనికకు రామచంద్రపురం వీఆర్ఓల సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నివాళులర్పించారు. అంతటి విషాదంలోనూ ఆమె కుటుంబ సభ్యులు అవయవదానం చేయడం గొప్ప విషయమని పలువురు అభినందించారు. సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరవాధ్యక్షుడు మద్దాల బాపూజీ మాట్లాడుతూ వీఆర్ఓ మౌనిక కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు పంపన విష్ణుమూర్తి, కె.సురేష్, సత్యవతి, శేఖర్ బాబు, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీమా సొమ్ము మంజూరు



కేదారిలంకలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు

కపిలేశ్వరపురం: చెట్టు విరిగి మీద పడటంతో కేదారిలంక గ్రామానికి చెందిన యర్రంశెట్టి కృష్ణ ఈ నెల ఒకటిన చనిపోయాడు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ విషయాన్ని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కృషితో మృతుని కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల బీమా మంజూరైంది. తక్షణ సాయంగా రూ.10 వేలు అందజేసి, మిగిలిన రూ.4.90 లక్షలను నామినీ ఖాతాకు జమ చేశారు. గురువారం బాధిత కుటుంబాన్ని ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పరామర్శించారు. ఆన్‌లైన్ చేసిన 12 రోజుల్లోనే సాయం మంజూరైందని సర్పంచ్ వీధి వెంకటరెడ్డి, ఎంపీటీసీ యర్రంశెట్టి నాగేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ మద్దింశెట్టి దొరబాబు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు పోలిశెట్టి గణేష్ పేర్కొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కాజులూరు: విద్యతో పాటు క్రీడలూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దోహదం చేస్తాయని కాజులూరు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం పంపన కృష్ణమూర్తి అన్నారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఇటీవల రాష్ట్ర స్థాయి ఆటల పోటీల్లో బహుమతులు పొందారు. గురువారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో స్కూల్ పీడీ జీజేఆర్ఎస్ కౌర్ మాట్లాడుతూ ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జరిగిన ఫుట్‌బాల్ అండర్-17 బాలుర విభాగంలో బీవీవీ సత్యనారాయణ, బాలికల విభాగంలో అనూష, అండర్-14 బాలురకు వీవీ మణికంఠ, బాలికలకు డి.శ్రీవల్లి, వై.వర్ష జిల్లా జట్టు తరఫున మెమొంటోలు, ప్రశంసాపత్రాలు సాధించారన్నారు. అలాగే విశాఖ జిల్లా భీమునిపట్నంలో జరిగిన ఆర్చరీ అండర్-17 బాలురలో పంపన సృజన్, బాలికల్లో కోన వీరవెంకటలక్ష్మి, విజయనగరం జిల్లా జోగింపేటలో జరిగిన అండర్-14 బాలికల్లో కొప్పిశెట్టి శ్రీసత్యలక్ష్మీదుర్గా జిల్లా జట్టు తరఫున బహుమతులు పొందారన్నారు.

వైఎస్సార్ ఆర్టీసీ ఎంప్లాయీస్ సంఘానికి గుర్తింపు



డీఎంకు జీఓ కాపీని అందిస్తున్న తొగరు మూర్తి

రామచంద్రపురం: వైఎస్సార్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు లభించినట్టు సంఘ గౌరవాధ్యక్షుడు తొగరు మూర్తి తెలిపారు. స్థానిక ఆర్టీసీ డిపో అసోసియేషన్ కార్యాలయంలో గురువారం యూనియన్ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో నేషనల్ మజ్దూర్ యూనియన్, ఎంప్లాయీస్ యూనియన్లకు మాత్రమే ప్రభుత్వ గుర్తింపు ఉండేదన్నారు. తాజాగా వైఎస్సార్ ఆర్టీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్‌ను గుర్తిస్తున్నట్టు ప్రభుత్వం జీవో విడుదల చేసిందని చెప్పారు. వైఎస్సార్ సీపీ ఆర్టీసీ అసోసియేషన్ అధ్యక్షుడు బీకే రాజు, కార్యదర్శి డీఎస్ఆర్ కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ఈ గుర్తింపు ఉపయోగపడుతుందని చెప్పారు. సమావేశం అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ కె.వెంకటేశ్వర్లుని కలిసి జీవో కాపీని అందజేశారు. రామచంద్రపురం డిపో నుంచి బస్సుల ఏర్పాటుపై యూనియన్ తరఫున వినతిపత్రం ఇచ్చారు. సంఘ నాయకులు పంపన వరప్రసాద్, కొండ, సత్యానందం, మహమ్మద్ ఈసూబు, పద్మ, శివశంకర్, శ్రీనివాసరావు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

చేలకు నిప్పు.. నేలకు ముప్పు..



కె.గంగవరంలో పంటకు నిప్పు పెడుతున్న రైతులు

కె.గంగవరం: నియోజకవర్గంలో 50 శాతం వ్యవసాయ పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది ఎక్కువ శాతం యంత్రాల ద్వారానే వ్యవసాయ పనులను పూర్తి చేశారు. యంత్రాలతో మాసూళ్లు చేయడం వల్ల గడ్డి ముక్కలు చేలో పడిపోయి ఉంటున్నాయి. ఈ గడ్డిని రైతులు ఒబ్బిడి చేయకుండా నిప్పు పెడుతున్నారు. కాజులూరు, రామచంద్రపురం పట్టణం, రూరల్, కె.గంగవరం మండలంలోని గ్రామాల్లో ప్రస్తుతం రైతులు చేలకు నిప్పు పెట్టే పనిలో బిజీగా ఉన్నారు. గడ్డిని సేకరిస్తే కూలీ ఖర్చు అవుతుందని భావించి, గడ్డికి నిప్పు పెడుతున్నారు. దీని వల్ల భూమిలోని సూక్ష్మజీవులు చనిపోయి, సారవంతం పోతోందని ఏఓ బలుసు రవి అన్నారు. పొలంలో సూపర్‌ఫాస్పేట్ వేసి దమ్ము చేస్తే దుబ్బులు, గడ్డి బాగా చివికిపోయి, భూమిలో కలసి భూసారం పెరుగుతుందని చెప్పారు,

క్రీడలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

కపిలేశ్వరపురం : ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని మండపేట నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్ణయించింది. అంగర జెడ్పీ హైస్కూల్‌లో గురువారం కాంప్లెక్స్ సమావేశం జరిగింది. కపిలేశ్వరపురం, మండపేట అర్బన్, మండపేట రూరల్, రాయవరం మండలాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంఈఓ కె.తాతారావు సమావేశంలో చర్చాంశాలను వివరించారు. అంగర హెచ్ఎం అంగర రాజు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు నల్లమిల్లి అప్పారెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ వీర్రాజు, మండపేట వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు కృపారావు, కార్యదర్శి గుబ్బల వేణుగోపాల్‌రావు, కపిలేశ్వరమండల ఎంఎస్‌డీఓ మేకా సత్యనారాయణ, ముత్తా సత్యనారాయణ, ఆయా మండలాల పీఈటీలు పాల్గొన్నారు.

దండు గంగమ్మకు కొబ్బరి కాగడాల స్వాగతం



తోటపేటలో కొబ్బరి కాగడాలతో అమ్మవారికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

రామచంద్రపురం రూరల్: తోటపేటలో ఉన్న దండు గంగమ్మ అమ్మవారిని గ్రామ పొలిమేరలోని అత్తింటి నుంచి గ్రామంలోని పుట్టింటికి గురువారం రాత్రి సుమారు 500 కొబ్బరి కాగడాలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని పుట్టింట ఉంచి, రెండు నుంచి మూడు నెలల తర్వాత జాతర నిర్వహిస్తారు. అనంతరం అత్తింటికి సాగనంపుతారు. కొబ్బరి కాగడాల వెలుగులో గ్రామంలో సందడి నెలకొంది. తోటపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమానికి అనుగుణంగా పథకాలు

- గ్రామాల్లో జోరుగా 'వై ఏపీ నీడ్స్ జగన్'



కాజులూరులో పథకాలను వివరిస్తున్న గుబ్బల ఏసురాజు

కాజులూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుబ్బల ఏసురాజు అన్నారు. కాజులూరు-1 సచివాలయ పరిధిలో గురువారం సర్పంచ్ దండంగి సరోజిని అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. గ్రామ సచివాలయం వద్ద జరిగిన సభలో ఏసురాజు, ఇతర నాయకులు మాట్లాడారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక గ్రామస్తులకు వివిధ పథకాల ద్వారా అందిన లబ్ధిని వివరించారు. ప్రజా సంక్షేమానికి అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి పథకాలను అమలు చేశారన్నారు. దళారుల ప్రమేయం లేకుండా, నేరుగా వాటిని లబ్ధిదారులకు అందజేశారని పేర్కొన్నారు. అనంతరం పథకాల బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. వలంటీర్లతో కలసి ఇంటింటికీ తిరిగి గత, ప్రస్తుత ప్రభుత్వాల వ్యత్యాసాన్ని తెలియజేశారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుత్తుల బుల్లిరాజు, జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, ఎంపీపీ మాత భారతి, మండల గృహ సారథుల కమిటీ చైర్మన్ చింతపల్లి నాగేంద్రప్రసాద్, నాయకులు పెంకే సత్యనారాయణ, దండంగి చిన్నారావు, యాళ్ల ధనరాజు, మేడిశెట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సీఎం జగన్‌ను ఆశీర్వదించండి

కె.గంగవరం: పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపర్చేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో భాగంగా మసకపల్లిలో జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వచ్చేలా ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ఈఓపీఆర్డీ నాగేంద్ర, సర్పంచ్ పిల్లి అన్నపూర్ణ కల్యాణ్‌తో కలసి ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను నాయకులతో కలసి ఎగురవేశారు. సచివాలయ మండల కన్వీనర్ తోకల శ్రీను, ఎంపీటీసీలు కొప్పిశెట్టి లక్ష్మణ్, కొండేపూడి గంగాభవాని అప్పారావు, బ్రహ్మపురి సర్పంచ్ సాగి వీరభద్రరాజు, కన్వీనర్లు పబ్బినీడు శ్రీనివాసకుమార్, కాదా గోవిందు, లంకే శ్రీనివాస్, ఉప సర్పంచ్ మేకా రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి బాసటగా నిలవాలి

రాయవరం: వివిధ పథకాలతో కొత్త శకానికి నాంది పలికిన సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సమాజంలో ప్రతిఒక్కరూ బాసటగా నిలవాలని రాయవరం జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ అన్నారు. రాయవరంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మరోమారు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని కోరారు. ప్రజల కోసం నిరంతరం పరితపించే జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిఒక్కరూ మద్దతు పలికేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తమలంపూడి గంగాధరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణరెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ చింతా సుబ్బారెడ్డి, మండల సేవాదళ్ కమిటీ ఛైర్మన్ వెలగల సత్యనారాయణరెడ్డి, నాయకులు నల్లమిల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వెన్నంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం

కపిలేశ్వరపురం: సామాన్య ప్రజల వెన్నంటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిలుస్తోందని వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలన్నారు. కపిలేశ్వరపురం మండలం నేలటూరులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, సర్పంచ్ కుక్కల వీరన్న, ఎంపీటీసీ రుద్రాక్షల వీరగౌరీకుమారి, ఉప సర్పంచ్ శనక్కాయల దొరబాబు, పార్టీ నాయకులు కిశోర్, కార్యదర్శి రామకృష్ణ గ్రామంలో చేపట్టిన సంక్షేమాన్ని వివరించారు.

మండపేటలో..

పదో సచివాలయం ఆవరణలో కౌన్సిలర్ బొక్కా సరస్వతి, వార్డు ఇంచార్జి కంది నాగశ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కో-ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజుబాబు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా హాజరయ్యారు. నాలుగున్నరేళ్లలో 21, 22 వార్డుల పరిధిలో రూ.24.50 కోట్లతో సంక్షేమాభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, వేగుళ్ల నారయ్యబాబు, జేసీఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, సచివాలయ కన్వీనర్ జమ్మూ శిరీష, చిన్నారావు, శ్రీను, అన్యం త్రిమూర్తులు, రుద్రక్షుల ప్రసన్న, షేక్ బీబీజాన్ పాల్గొన్నారు



మసకపల్లిలో బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నాగమణి తదితరులు



నేలటూరులో జరిగిన అభివృద్ధిని వివరిస్తున్న ఎంపీపీ, సర్పంచ్



మండపేటలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పతివాడ, రాజుబాబు